## 'ఆరోగ్యమే మహా భాగ్యం'



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పార్వీన్ కౌసర్

సూర్యాపేట లీగల్, మే 17: ఆరోగ్యమే మహా భాగ్యమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పార్వీన్ కౌసర్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద ఆదేశాల మేరకు సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య సిబ్బందితో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నిత్యం పారిశుధ్య పనులు చేస్తూ సూర్యాపేట పట్టణ ప్రజ ఆరోగ్యాలను కాపాడుతున్న పారిశుధ్య సిబ్బంది తమ ఆరోగ్యాలను కూడా కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.మధు, న్యాయవాదులు ఎస్.రాజు, న్యాయవాదులు బి.వెంకటరత్నం, పి.వాణి, ప్రవీణ్‌కుమార్, సోషల్ వర్కర్ మమత తదితరులు పాల్గొన్నారు.

## 'అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు'



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమాధికారి నరసింహారావు

తుంగతుర్తి, మే 17: అర్హులైన దివ్యాంగులందరికీ సహాయ ఉపకరణాలు అందజేస్తామని జిల్లా సంక్షేమాధికారి కె.నరసింహారావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల దివ్యాంగులకు, వయో వృద్ధులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసేందుకు శనివారం ఎంపిక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలింకో ప్రభుత్వ రంగ సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలు అందజేయనున్నట్లు చెప్పారు. అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని, అలింకో సంస్థ బాధ్యులు పరిశీలించి పూర్తిస్థాయి అర్హతలు ఉన్నవారికి అందిస్తారని వెల్లడించారు. ఆరు మండలాల నుంచి మొత్తం 150 వరకు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషుకుమార్, సీడీపీఓ శ్రీజ, సూపర్‌వైజర్లు మంగమ్మ, భైరున్నీసా, ప్రమీల, అలింకో స్టాఫ్ రక్షిత్, రంజన్, రాజాబాబు, సాయి, సంజీవ, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల్లోని మొక్కలను కాపాడాలి

- జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష



బరాఖత్‌గూడెంలో నర్సరీని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈఓ

మునగాల, మే 17: మండల కేంద్రం మునగాలతో పాటు మండలంలోని బరాఖత్‌గూడెం, కృష్ణానగర్ గ్రామల్లోని నర్సరీలను జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండ తీవ్రత వల్ల నర్సరీల్లోని మొక్కలు చనిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి నర్సరీలో గ్రీన్ నెట్ ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి విత్తనాలు నాటాలని చెప్పారు. నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో నిర్మిస్తున్న మోడల్ మరుగుదొడ్లను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో తాసీల్దార్ ఆంజనేయులు, ఏపీఓ శైలజ, కార్యదర్శి శ్వేత, శ్రీధర్, వసంత తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు



చిల్లేపల్లి చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ చేస్తున్న హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు

నేరేడుచర్ల, మే 17: పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే వదిలేయాలని హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు సూచించారు. మండలంలోని చిల్లేపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను శనివారం సీఐ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి గోవులను తరలిస్తున్నారని, వాటిని నియంత్రించడంతో పాటు నకిలీ విత్తనాలు, అక్రమంగా ధాన్యాన్ని తరలించకుండా ఉండేందుకు ముందస్తుగా చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు ఒక ఏఎస్ఐతో పాటు నలుగురు పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. వచ్చే వాహనాల స్పీడును తగ్గించి వాటిని తనిఖీ చేయాలంటే స్టాపర్లు అవసరం అని గుర్తించి వెంటనే నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌కు ఫోన్ చేసి స్టాపర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 'ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి'

- ఎంఈఓ చత్రునాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ చత్రునాయక్

గరిడేపల్లి, మే 17: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాధికారి చత్రునాయక్ కోరారు. మండలంలోని గుండాలమిట్ట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల విద్యా కమిటీ చైర్‌పర్సన్లు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న వసతులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ శైలజ, ప్రధానోపాధ్యాయులు రవినాయక్, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, సాయిలు, సౌజన్య, అశోక్, రామకృష్ణ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు



ఆత్మకూర్.ఎస్ : కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ఆత్మకూర్.ఎస్, మే 17: ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అదనపు కలెక్టర్ పి.రాంబాబు ఆదేశించారు. మండలంలోని తుమ్మల పెన్‌పహాడ్ కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యంపై టార్పాలిన్లు కప్పాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్రం ఇన్‌చారి లక్ష్మారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మోతె: మండల పరిధిలోని రావిపహాడ్, భీక్యాతండా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ అరుణ, డీటీ లావణ్య, ఏపీఎం వెంకయ్య, ఏఈఓ ఝాన్సీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు'

సూర్యాపేట రూరల్, మే 17: మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ హెచ్చరించారు. ఇటీవల సూర్యాపేట రూరల్, పెన్‌పహాడ్, చివ్వెంల, ఆత్మకూర్.ఎస్ స్టేషన్ల పరిధిలో పట్టుబడిన 74 వాహనాలను సీజ్ చేయగా, పట్టుబడిన వాహనాల యజమానులకు, పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన చట్టాలు, రోడ్డు భద్రత, ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన కొత్త నిబంధనలు, జరిమానాలు, శిక్షలు మొదలగు అంశాలపై వారికి సీఐ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐలు బాలునాయక్, మహేశ్, శ్రీకాంత్‌గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్పాహారం పంపిణీ

నేరేడుచర్ల, మే 17: వాసవి, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో నేరేడుచర్లలోని చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో శనివారం అల్పాహారం పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండా సత్యనారాయణ, పద్మావతి కుటుంబ సభ్యుల సహకారంతో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి, వనితా క్లబ్ సభ్యులు కొత్త లక్ష్మణ్, లక్ష్మీనరసింహారావు, సుమంత్, గరిణె జ్యోతి, చెరుకు కవిత, నటరాజ్, అరవింద్, మధు, జగిని, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఆవుల మృత్యువాత

ఆత్మకూర్.ఎస్, మే 17: మండలంలోని రామోజీతండాలో విద్యుదాఘాతంతో శనివారం రెండు ఆవులు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన గుగులోతు లచ్చు, భూక్యా రమేశ్‌కు చెందిన ఆవులను మేత కోసం వదిలారు. గ్రామ శివారులోని గుగులోతు బోజ్యా పొలంలో ఆవులు మేత మేస్తూ పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా విద్యుత్ తీగలు ఆనుకొని అక్కడికక్కడే మృతిచెందాయి.

**తుంగతుర్తి మండలంలో..**

తుంగతుర్తి: కేశవాపురం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి వీచిన ఈదురుగాలులకు పొలాల్లో విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. శనివారం మేతకు వెళ్లిన పెండెల భిక్షం అనే రైతుకు చెందిన రెండు ఆవులు, మల్సూర్ అనే రైతుకు చెందిన గేదె మృతిచెందాయి.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గరిడేపల్లి, మే 17: మండలంలోని గరిడేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటో పట్టివేత

మేళ్లచెర్వు, మే 17: అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను మండలంలోని కందిబండ శివారులో శనివారం పోలీసులు పట్టుకున్నారు. కోదాడ మండలం తమ్మరకు చెందిన ఆటో డ్రైవర్ రాంబాబు 2.50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పరమేశ్ తెలిపారు.

## 'ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు'



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చిలుకూరు, మే 17: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ చిలుకూరు హైస్కూల్ ఉపాధ్యాయులు శనివారం గ్రామంలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు.

## ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సీపీఐ ప్రయాణం

- ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్



మహాసభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

గరిడేపల్లి, మే 17: ప్రజా ఉద్యమాలే ఊపిరిగా, పోరాటాలే ప్రాణంగా సీపీఐ ప్రయాణం సాగిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని గానుగబండ గ్రామంలో శనివారం నిర్వహించిన సీపీఐ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలే అజెండాగా, నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సీపీఐ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సీపీఐ నాయకత్వం వహించిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. త్రిపురం సుధాకర్‌రెడ్డి, పోటు పూర్ణచందర్‌రావు అధ్యక్షతన జరిగిన మహాసభలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, యల్లావుల రాములు, దూళిపాళ ధనుంజయనాయుడు, మండవ వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, పంగ గోవిందు, వెంకటేశ్వర్లు, యడ్ల అంజన్‌రెడ్డి, పున్నయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు ఉపేందర్



ఆటో యూనియన్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్

హుజూర్‌నగర్, మే 17: ఆటో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌కేవీ అనుబంధ సంఘం ఆటో యూనియన్ కార్మికులతో హుజూర్‌నగర్ పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికుల జీవనం కష్టతరంగా మారి డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. జీవనాధారం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఆవుల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ఎండీ.ఇబ్రహీం, కోశాధికారిగా కడియం కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులుగా నరసింహ, వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.

## బారులుదీరిన ధాన్యం లారీలు



తిరుమలగిరిలో రైస్ మిల్లు వద్ద బారులుదీరిన లారీలు

తిరుమలగిరి, మే 17: మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ రైస్ మిల్లు వద్ద శనివారం ధాన్యం లారీలు బారులుదీరాయి. అకాల వర్షాలకు ధాన్యం తడిసి నానా అవస్థలు పడుతున్న రైతులు ధాన్యం కొనుగోళ్లు త్వరగా నిర్వహించాలని ధర్నాలు, నిరసనలు చేపట్టడంతో మూడు రోజుల క్రితం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మండలంలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యం త్వరితగతిన కాంటాలు వేసి లారీల్లో మిల్లులకు తరలించాలని ఆదేశించడంతో అధికారుల్లో చలనం వచ్చి కాంటాలు వేసి లారీల ద్వారా మిల్లులకు తరలిస్తున్నారు. ఒకేసారి ఎక్కువ మొత్తంలో కాంటాలు జరుగడం వల్ల మిల్లు వద్ద లారీలు బారులు దీరాయి. మిల్లర్లు వెంటనే లారీల్లోని ధాన్యం దిగుమతి చేసుకోవాలని అధికారులు సూచించారు.

## మిల్లుల్లో ధాన్యం దిగుమతులను వేగవంతం చేయాలి : తాసీల్దార్

నూతనకల్, మే 17: కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించిన ధాన్యాన్ని రైస్ మిల్లుల్లో ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు సూచించారు. శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని శనివారం తాసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కాంటాలు త్వరగా పూర్తి చేసి మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ హస్సాన్ తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాలతో వ్యక్తిపై గొడ్డలితో దాడి

సూర్యాపేట రూరల్, మే 17: భూ తగాదాల నేపథ్యంలో మండల పరిధిలోని తాళ్లకాంపాడ్ గ్రామంలో శనివారం ఓ వ్యక్తిపై గొడ్డలి దాడి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మిర్యాల శేఖర్‌రెడ్డి గ్రామంలో తనకున్న ఒక గుంట ఇంటి స్థలంలో చెట్లను కొట్టి చదును చేస్తుండగా అదే గ్రామానికి చెందిన ఎస్‌కె.గౌస్, ఎస్‌కె.సమీర్, ఎస్‌కె.మైమూద్, ఎస్‌కె.మల్సూర్, ఎస్‌కె.అమీరా, ఎస్‌కె.మున్నాభి ఆ భూమి తమదంటూ గొడ్డలితో శేఖర్‌రెడ్డిపై దాడి చేశారు. దీంతో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. శేఖర్‌రెడ్డి తండ్రి అమృతరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ బాలునాయక్ తెలిపారు.


## ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు



ఆత్మహత్యల నివారణపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పోలీస్ అధికారులు, వైద్యులు

నీలగిరి, మే 17: నల్లగొండ మండలంలోని అన్నెపర్తి 12వ బెటాలియన్‌లో తెలంగాణ పోలీస్‌శాఖ, ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును బెటాలియన్ కమాండెంట్ కె.వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డా.అశోక్ పరికిపండ్ల మాట్లాడుతూ ఆత్మహత్యల వెనుక ఉన్న మానసిక, సామాజిక కారణాలు, వాటి పరిష్కార మార్గాలు, మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నివారణపై అవగాహన కల్పించారు. ఏదైన సమస్య వచ్చినప్పుడు బంధువులు, స్నేహితులతో పంచుకొని వాటి పరిష్కార మార్గాలను వెతకాలని, అధైర్యపడవద్దని హితవు పలికారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు రామోజీరావు, శ్రీనివాసులు, సుజనారెడ్డి, శుభ, అసిస్టెంట్ కమాండెంట్ సీహెచ్ అంజనేయరెడ్డి, మెడికల్ ఆఫీసర్ షర్మిల, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

# 'నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు'



మేళ్లచెర్వులోని ఎరువుల దుకాణంలో పరిశీలిస్తున్న కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి



మునగాల: పత్తి విత్తనాలను పరిశీలిస్తున్న ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

మేళ్లచెర్వు, మే 17: రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని పలు విత్తన విక్రయ దుకాణాలను వ్యవసాయశాఖ అధికారులతో కలిసి శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రైతులు విత్తనాల కొనుగోలు చేసిన తర్వాత రశీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పద్మ, ఎస్ఐ పరమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

### విత్తనాల ధరల పట్టికను ప్రదర్శించాలి

మునగాల: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్‌ను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. విత్తనాల ధరల పట్టికను షాపుల ముందు ప్రదర్శించాలని యజమానులకు సూచించారు. డీలర్లు లాభాపేక్షతో నకిలీ విత్తనాలు అమ్మడం వలన పంటలు సాగు చేసిన రైతులు సరైన దిగుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బుంగా రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలతో శబ్ద కాలుష్యం చేస్తే చర్యలు : డీఎస్పీ



ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేయిస్తున్న పోలీసులు

కోదాడ, మే 17: వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. పట్టణంలో పలువురు ఆకతాయిలు ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు మార్చి శబ్ద కాలుష్యానికి పాల్పడుతుండగా పోలీసులు వారిని ఇటీవల పట్టుకున్నారు. ఆ వాహనాల సైలెన్సర్లను శనివారం రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ప్రజలను అసౌకర్యానికి గురిచేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. యువత బాధ్యతగా మెలగాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్‌నాయక్, ఎస్ఐ రంజిత్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

కోదాడ రూరల్, మే 17: కోదాడ పట్టణంలోని చైతన్యభారతి పాఠశాల 1997–98 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు కోదాడలోని ఓ హోటల్‌లో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
UMFB సూర్యాపేట బ్రాంచి-05181
శంకర్‌విలాస్ సెంటర్, ఈద్గ రోడ్డు, సూర్యాపేట-508213. Mail ID: ubin0805181@unionbankofindia.bank

**సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

దిగువవారికి:
**1) ఋణగ్రహీత: శ్రీమతి అల్లం రజిత, భర్త: అల్లం రవి,** హెచ్.నెం. 1-1-517/2/20/1, శ్రీశ్రీ నగర్, హైటెక్ బస్టాండ్ ప్రక్కన, సూర్యాపేట-508213. **2) కో-అప్లికెంట్: శ్రీ అల్లం రవి, తండ్రి: అల్లం మల్లయ్య,** హెచ్.నెం. 1-1-517/2/20/1, శ్రీశ్రీ నగర్, హైటెక్ బస్టాండ్ ప్రక్కన, సూర్యాపేట-508213. **3) హామీదారు: శ్రీ జిగ్గిల బిక్షమయ్య, తండ్రి: నరసయ్య,** హెచ్.నెం. 1-4-249/39, ధరణి అపార్ట్‌మెంట్, న్యూ బస్టాండ్, సూర్యాపేట.
సర్/మేడమ్,
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.** మా UMFB **సూర్యాపేట (05181) శాఖ** నుండి దిగువ రుణసదుపాయాలను ఇందులో చిరునామాదారు నెం.1, 2 & 3 అయిన మీరు వినియోగించుకున్నారు మరియు బకాయి / వాయిదా / వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున / సదరు ఖాతాలు సంతృప్తికరంగా నిర్వహించనందున ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ షరతుల ప్రకారం RBI మార్గదర్శకాలననుసరించి మీ ఖాతా/లు **30-04-2025** నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినవి. **08-05-2025** నాటికి మొత్తం **రూ.8,87,380.82 పై॥ (అక్షరాల ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల ఎనభై రూపాయలు మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే)** మీ ఖాతా/లలో బకాయిగా ఉన్నది.
పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి నెం.1, 2 & 3 అయిన మీ నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| వ. నెం. | స్కీమ్ | ఖాతా నెంబరు | లిమిట్ (రూ.లలో) | NPA తేదీనాటికి అనగా 08-05-2025 నాటికి బకాయి (రూ.లలో) |
|---|---|---|---|---|
| 1 | HL005 | 051831100000733 | 10,50,000 | 8,87,380.82 |
| 2 | HLPGN | 051830100009345 | 6,00,000 | 41,213.00 |
| 3 | UPLCT | 051816590000006 | 2,70,000 | 96,880.00 |
| | | | మొత్తము | 10,25,473.82 |

సదరు బకాయిసొమ్ములు లేదా సొమ్ములు తిరిగి చెల్లింపుల కొరకు సెక్యూర్ చేసేందుకు దిగువ ఇందులో వివరించిన స్థిరాస్తికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించి మరియు **శ్రీమతి అల్లం రజిత, భర్త: అల్లం రవి** గారిచే **12.08.2010** మరియు **25.08.2021 తేదీలలో** డాక్యుమెంట్లు బ్యాంక్ బకాయి నిమిత్తం అమలు చేయబడినవి.

**తనఖావుంచిన స్థిరాస్తి యొక్క వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి**

సూర్యాపేట టౌన్ & జిల్లా, సూర్యాపేట మునిసిపల్ లిమిట్స్ క్రింద, బేచిరాగ్ మాధారం రెవెన్యూ గ్రామము, సర్వే నెం.265, శ్రీశ్రీ నగర్ నందు 201.46 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో ఇంటి నెం.1-1-517/2/14 కలిగి నిర్మించిన 1167 చ॥అ॥ గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1154 చ॥అ॥ ఫస్ట్ ఫ్లోర్ ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఏరియా కలిగిన ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: షెడ్యూలు ఆస్తికి హద్దులు: ఉత్తరం:** పోలెబోయిన లక్ష్మయ్య యొక్క ప్రదేశము; **దక్షిణం:** 20 అ॥ వెడల్పుగల రోడ్డు; **తూర్పు:** సామ ఆదిలక్ష్మి యొక్క ఇల్లు; **పడమర:** చిన్నెం భవానీ యొక్క ఇల్లు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) ననుసరించి ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీచే అమలు చేయబడిన లోన్ డాక్యుమెంట్లలో నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్యువల్ రేటువంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి మొత్తం **రూ.10,25,473.82 (అక్షరాల పది లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల డెబ్బై మూడు రూపాయలు మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే)** మొత్తాన్ని చెల్లించాల్సిందిగా మరియు మీ బకాయిలను పూర్తిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమైనది. లేనిచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొని పై సదరు సెక్యూరిటీలను స్వాధీనం చేసుకొనుట మాకు తప్పనిసరి అవుతుంది. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత మీరు బ్యాంకు అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను అమ్మకుండా లేదా వాటితో వ్యవహరించకుండా నిరోధించబడ్డారు / నియంత్రించబడ్డారు. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించు కొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను మీరు గమనించాలని కోరడమైనది.

తేది: 08-05-2025 సం/-అధీకృత అధికారి
ప్రదేశము: సూర్యాపేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
UMFB సూర్యాపేట బ్రాంచి-05181
శంకర్‌విలాస్ సెంటర్, ఈద్గ రోడ్డు, సూర్యాపేట-508213. Mail ID: ubin0805181@unionbankofindia.bank

**సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

దిగువవారికి:
**1) ఋణగ్రహీత: మెస్సర్స్ గోదావరి ఆగ్రో ఏజెన్సీస్, తరపున యజమాని: శ్రీమతి కడారు సరళ,** 5-84/1, జనగామ క్రాస్ రోడ్డు, సూర్యాపేట-508213, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. **2) ఋణగ్రహీత: శ్రీమతి కడారు సరళ, భర్త: కడారు నరసింహారెడ్డి,** హెచ్.నెం. 1-6-141/7/2/10, విద్యానగర్, సూర్యాపేట, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. **3) హామీదారు: శ్రీ కడారు నరసింహారెడ్డి, తండ్రి: కె.మల్లారెడ్డి,** హెచ్.నెం. 1-6-141/7/2/10, విద్యానగర్, సూర్యాపేట, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సర్/మేడమ్,
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.** మా UMFB **సూర్యాపేట (05181) శాఖ** నుండి దిగువ రుణసదుపాయాలను ఇందులో చిరునామాదారు నెం.1, 2 & 3 అయిన మీరు వినియోగించుకున్నారు మరియు బకాయి / వాయిదా / వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున / సదరు ఖాతాలు సంతృప్తికరంగా నిర్వహించనందున ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ షరతుల ప్రకారం RBI మార్గదర్శకాలననుసరించి మీ ఖాతా/లు **30-04-2025** నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినవి. **08-05-2025** నాటికి మొత్తం **రూ.27,99,299.71 పై॥ (అక్షరాల ఇరవై ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల తొంభై తొమ్మిది రూపాయలు మరియు డెబ్బై ఒకటి పైసలు మాత్రమే)** మీ ఖాతా/లలో బకాయిగా ఉన్నది.
పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి నెం.1, 2 & 3 అయిన మీ నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| వ. నెం. | స్కీమ్ | ఖాతా నెంబరు | లిమిట్ (రూ.లలో) | NPA తేదీనాటికి అనగా 08-05-2025 నాటికి బకాయి (రూ.లలో) |
|---|---|---|---|---|
| 1 | SODGN | 051831100000557 | 28,00,000 | 27,99,299.71 |
| | | | మొత్తము | 27,99,299.71 |

సదరు బకాయిసొమ్ములు లేదా సొమ్ములు తిరిగి చెల్లింపుల కొరకు సెక్యూర్ చేసేందుకు దిగువ ఇందులో వివరించిన స్థిరాస్తికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించి మరియు **శ్రీ కడారు నరసింహారెడ్డి, తండ్రి: కె.మల్లారెడ్డి,** గారిచే **29.08.2018 తేదీలో MODT 10089-2018 Dated 29.08.2018** డాక్యుమెంట్లు బ్యాంక్ బకాయి నిమిత్తం అమలు చేయబడినవి.

**తనఖావుంచిన స్థిరాస్తి యొక్క వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి**

**రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.3679-2012, తేది.20-04-2012 ద్వారా శ్రీ కడారు నరసింహ రెడ్డి, తండ్రి: కె.మల్లారెడ్డికి చెందిన ఆస్తి.** తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, సూర్యాపేట మునిసిపాలిటీ, 60 అ॥ రోడ్డు, పాత త్రివేణి కాలేజీ వెనుకవైపు, నెం.1-7-171/బి/బి నందు సర్వే నెం.236/ఎ నందు 277.66 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో 1195.47 చ॥అ॥ నిర్మాణపు ఏరియాలోని గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనము ఫ్రీ హోల్డ్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** సయ్యద్ హుస్సేన్ యొక్క స్థలము; **పడమర:** తల్లాడ కృష్ణమూర్తి యొక్క ఇల్లు; **ఉత్తరం:** 30'' అ॥ రోడ్డు; **దక్షిణం:** 30'' అ॥ రోడ్డు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) ననుసరించి ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీచే అమలు చేయబడిన లోన్ డాక్యుమెంట్లలో నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్యువల్ రేటువంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి మొత్తం **రూ.27,99,299.71 పై॥ (అక్షరాల ఇరవై ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల తొంభై తొమ్మిది రూపాయలు మరియు డెబ్బై ఒకటి పైసలు మాత్రమే)** మొత్తాన్ని చెల్లించాల్సిందిగా మరియు మీ బకాయిలను పూర్తిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమైనది. లేనిచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొని పై సదరు సెక్యూరిటీలను స్వాధీనం చేసుకొనుట మాకు తప్పనిసరి అవుతుంది. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత మీరు బ్యాంకు అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను అమ్మకుండా లేదా వాటితో వ్యవహరించకుండా నిరోధించబడ్డారు / నియంత్రించబడ్డారు. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించు కొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను మీరు గమనించాలని కోరడమైనది.

తేది: 08-05-2025 సం/-అధీకృత అధికారి
ప్రదేశము: సూర్యాపేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా